RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 270 మంగళవారం, అక్టోబర్ 20, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

ఎల్‌నినో పరిస్థితులపై

కేబినెట్ సబ్‌కమిటీ

■ రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది.

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ.



హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కమిటీని ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, సీతక్క, తుమ్మల, వాకిటి శ్రీహరిలను సభ్యులుగా నియమించింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా సీఎం సలహాదారు రామకృష్ణారావు వ్యవహరించనున్నారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ కన్వీనర్‌గా ఉంటారు.ఇటీవల మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంత్రివర్గ ఉపసంఘం ఎల్‌నినో పరిస్థితులు సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు, సూచనలు ఇస్తుంది. రానున్న రోజుల్లో సాగు, తాగునీరు, విద్యుత్, పశుగ్రాసం కొరత, రిజర్వాయర్లు, నిధుల నిర్వహణ కీలకం కానున్న నేపథ్యంలో... ఆయా శాఖల మంత్రులతో కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలు చేయాల్సిన పనులు, కేంద్ర సహకారం వంటి అంశాలపై క్యాబినెట్ సబ్ కమిటీ చర్చిస్తుంది.ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తలెత్తిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలో నిమగ్నమైంది. వర్షాభావం కారణంగా సుమారు 11.18 లక్షల ఎకరాల్లోని పంటలు చేతికందే అవకాశం లేదనే అంచనాల నేపథ్యంలో? వివిధ శాఖల పరిధిలోని పరిస్థితుల నివేదికలను సేకరించి, ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది.ఇటీవల జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో సాధారణం కన్నా 17 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లుగా అధికారులు అంచనా వేశారు. సుమారు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు కూడా సర్కారు అంచనా వేస్తోంది. కరవు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయాన్ని అందించాలని ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీని కేటాయించాలని కూడా కోరింది. ఎల్?నినోను ఎదుర్కొనేందుకు ఇప్పటికే అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాజాగా కేబినెట్ నిర్ణయం మేరకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు చేసేందుకు డిప్యూటీ సీఎం భట్టి నేతృత్వంలో సబ్?కమిటీని ఏర్పాటు చేసింది.

ఎల్‌నినో ఎఫెక్ట్.. నీటి కొరత కారణంగా


రైతులు వరి సాగు చేయొద్దు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబరు 19 : సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గోదావరి నీళ్లకు అడ్డుకట్ట వేసేందుకు తమ ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. (సోమవారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ ఉండేలా ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ పనులను దసరా రోజు ప్రారంభిస్తామని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటాయి.గోదావరి నదిలో నీళ్లు లేవని.. నీళ్లను విని యోగం లోకి తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తామని మంత్రి తు మ్మల తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో సాగు చేయక పోయినా ఫర్వా లేదని.. కానీ చేతికందే పంటలు నీళ్లు లేక ఎండిపోయే దుస్థితి వద్దని అన్నదాతలకు సూచించారు. రైతన్నలు తక్కువ నీటి వినియోగం ఉండే పంటలు సాగు చేయాలని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి తగ్గడం నీటి కొరత కారణంగా రైతులు వరి సాగు చేయొద్దని సూచించారు. తాగునీటి కష్టాలు లేకుండా గోదావరి నీళ్లను నిల్వ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి తాను వివరించానని చెప్పారు. తక్షణమే దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులను వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

కుప్పం ఎన్నికలు..

ఛైర్మన్ పదవికి 13



అమరావతి, అక్టోబర్ 19:
కుప్పం మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. మున్సిపల్ ఛైర్మన్ స్థానంతో పాటు, వార్డు కౌన్సిలర్ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. దీంతో కుప్పంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం మొత్తం 13 నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధాన పార్టీలైన టీడీపీ తరఫున రాజ్ కుమార్, వైసీపీ తరఫున గణేశ్ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు.ఇక కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డు కౌన్సిలర్ స్థానాలకు గాను మొత్తం 282 నామినేషన్లు వచ్చాయి. అత్యధికంగా తెలుగుదేశం పార్టీ 146 నామినేషన్లు దాఖలు చేయగా, వైసీపీ 99 నామినేషన్లతో రెండో స్థానంలో నిలిచింది. జనసేన పార్టీ 13, బీజేపీ 2 నామినేషన్లు సమర్పించాయి. మరో 22 మంది స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు.నామినేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో, తదుపరి దశ అయిన నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ప్రక్రియలు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థుల జాబితాపై స్పష్టత రానుంది.

హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, అక్టోబరు 19 :
తెలంగాణ హైకోర్టు సమీపంలోని మదీనా వద్ద ఉన్న 'బాంబే హోజరీ'లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. (సోమవారం) తెల్ల వారుజామున, హైకోర్టుకు ఎదురుగా ఉన్న మదీనా క్రాస్ రోడ్ వద్ద గల 'బాంబే హోజరీ' వస్త్ర దుకాణం, గోదాములో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, చార్మినార్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. బాంబేహౌజరీ హోల్‌సేల్ షాప్, గోదాం నుంచి భారీగా పొగలు వెలువడుతున్నాయి. పొగల ధాటికి స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మంటలు ఇతర షాపులకు వ్యాపించకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ కావడంతో భారీ ఎత్తున నష్టం ఉందని అధికారులు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మునుపెన్నడూ లేన ంత రసవత్తరంగా మారాయి. మహ బూ బ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్‌తో పాటు నల్గొ ండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గాల స్థానా లకు ఫారం-18 ద్వారా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈసారి ఓటర్ల జాబితాను పూర్తిగా కొత్తగా రూపొందిస్తుండటంతో పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను ప్రధాన రాజకీయ పార్టీల స్నీ భుజాన వేసుకున్నాయి. అధికార కాంగ్రెస్ ఇప్పటికే తమ అభ్యర్థుల ప్రకటన, ఓటర్ల నమోదులో ముందంజలో నిలవగా, విపక్ష బీఆర్ఎస్ , బిజెపి మాత్రం తగు వ్యూహంతో తుది అభ్యర్థుల ఎంపికపై అంతర్గత కసరత్తును ముమ్మరం చేశాయి.బలమైన నేతల కోసం కేసీఆర్ అన్వేషణప్రధానంగా గులాబీ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌లు ఈ గ్రాడ్యుయేట్ స్థానాలను దక్కించుకోవడాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అనంతరం విద్యావంతులు, ఉద్యోగులు, పట్టభ ద్రుల్లో బీఆర్ఎస్ పట్ల ఉన్న అభిప్రాయాన్ని సానుకూ లంగా మార్చుకోవడానికి ఈ ఎన్నిక లను ఒక సువర్ణావకాశంగా కేసీఆర్ చూస్తు న్నారు. ఇందులో భాగంగానే సాంప్రదాయ ఓటు బ్యాంకుతో పాటు స్థానిక సోషల్ ఇంజ నీరింగ్ సూత్రాన్ని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉన్న నాయకులను బరిలోకి దించేందుకు కసరత్తు చేస్తున్నారు.క్యాడర్ నమ్మిన అభ్యర్థి అయితేనే గెలుపుఅధికారంలో లేని ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం పార్టీ కేడర్ పట్ల విధేయత మాత్రమే గెలుపును ఖాయం చేయలేదని బీఆర్ఎస్ అధిష్టానం గ్రహించింది. పట్టభద్రుల నియోజకవర్గాలు ఐదు ఆరు ఉమ్మడి జిల్లాల పరిధిలో విస్తరించి ఉండటం వల్ల, ప్రచారాన్ని గ్రామీణ స్థాయి వరకు వేగంగా తీసుకెళ్లగల అంగ బలం, అర్థ బలం ఉన్న నేతలకే ఓటు వేయాలని డిసైడ్ అయ్యారు. ఖర్చులు తట్టుకుని, సొంత బలంతో విస్తృత ప్రచారం చేసుకోగల ఆర్థిక పటిష్టత ఉన్న అభ్యర్థులతో కేసీఆర్, కేటీఆర్‌లు ఇప్పటికే ముఖాముఖి సమావేశాలు పూర్తి చేశారు. మరోవైపు, అధికార కాంగ్రెస్ పార్టీ తమ ప్రభుత్వ సంక్షేమం, టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు, ఉద్యోగ నియామకాలను అస్త్రంగా చేసుకుని పట్టభద్రులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇక బిజెపి తన అర్బన్ ఓటు బ్యాంకుతో పాటు మోదీ ప్రభుత్వ ఇమేజ్‌తో నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున పేర్లను పంపించి టికెట్ల ఎంపికను కొలిక్కి తెచ్చే పనిలో పడింది. విపక్షాల అభ్యర్థుల ఖరారులో జరుగుతున్న కొంత అభ్యర్థి ఆర్థిక-సామాజిక బలాలు సరిగ్గా కుదిరితేనే కాంగ్రెస్‌ను నిలువరించడం సాధ్యమవుతుందని గులాబీ శ్రేణులు బలంగా నమ్ముతున్నాయి.

భూ వివాదాల శాశ్వత పరిష్కారమే

ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్, అక్టోబర్19:
రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరి ష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్ని ర్మాణం తోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తు న్నట్లు తెలిపారు.34 నెలల్లో 12,40,366 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు వివరించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68, 858 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని చెప్పా రు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ – సర్వేతో పరిష్కారమని పేర్కొన్నారు. సాగుదారులను గుర్తించి చట్టబద్ధ మైన భూ హక్కుల కల్పన చేస్తున్నామని అన్నా రు. నారాయణపురంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూహక్కులు కల్పించామని సోదాహరణంగా వివరించారు. సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు పట్టాలు అందించామని తెలిపారు. పాస్ పుస్తకాలతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా సహా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.హక్కుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.





ఆర్టీసీ వెరిఫికేషన్‌లో అక్రమాలు.

● ఎన్నికలను వెంటనే రద్దు చేయాలి

●అధికార దుర్వినియోగానికి పాల్పడితే సహించేది లేదు..

● టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్



పరిగి, అక్టోబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) :
ఆర్టీసీ యూనియన్ల వెరిఫికేషన్ ప్రక్రియలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తీవ్రంగా విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడితే ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటివరకు జరిగిన అన్ని ఆర్టీసీ యూనియన్ వెరిఫికేషన్లలో క్లాజ్ 3 ప్రకారం రాష్ట్ర స్థాయి గుర్తింపును మెజారిటీ ఓట్లు వచ్చిన సంఘానికి, అలాగే క్లాజ్ 6 ప్రకారం 51 శాతం ఓట్లు వచ్చిన సంఘానికి ప్రాంతీయ గుర్తింపును ఇచ్చేవారని గుర్తుచేశారు. ఒకవేళ 51 శాతం ఓట్లు రాని పక్షంలో, రాష్ట్ర గుర్తింపు పొందిన సంఘానికే ఆ ప్రాంతాన్ని కేటాయించే పద్ధతి నిరంతరం కొనసాగుతోందన్నారు.అన్నీ తెలిసి కూడా లేబర్ కమిషనర్ తన ఇష్టానుసారంగా గుర్తింపును కేటాయించడం తీవ్ర అన్యాయమని మండిపడ్డారు. చివరికి టీఎంయూ గుర్తును కూడా టీడబ్ల్యూయూకు కేటాయించి, నిబంధనలకు విరుద్ధంగా ఫలితాలు ప్రకటించడం వెనుక కావాలని చేసిన అక్రమాలు స్పష్టంగా కనిపిస్తున్నాయ ని ఆరోపించారు. నిబంధనలు పక్కనబెట్టి తమకు నచ్చిన వారికి అధికారాన్ని కట్టబెట్టాలనుకున్న ప్పుడు ఇక ఎన్నికలు నిర్వహించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆర్టీసీ ఎన్నికల ప్రకటనకు కనీసం 40 రోజుల వ్యవధి ఇచ్చేవారని, కానీ ఈసారి కేవలం 20 రోజులలోనే ప్రకటన ఇచ్చి ఆదరాబాదరాగా ఎన్నికలు పూర్తి చేయడం వెనుక అక్రమంగా అధికారం కట్టబెట్టే కుట్ర ఉందని హనుమంతు ముదిరాజ్ ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడిన అధికారిపై ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, ఈ ఎన్నికలను వెంటనే రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

తిమ్మాపూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



పూడూరు,అక్టోబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా పూడూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలను గ్రామ సర్పంచ్ లలిత ఆంజనేయులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ సాంప్రదాయ వస్త్రధారణతో ఒకచోట చేరి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు చుట్టూ తిరుగుతూ భక్తిభావంతో పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లలిత ఆంజనేయులు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ..."తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మన గ్రామంలో ఇంత ఘనంగా, అందరం కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. గౌరమ్మ ఆశీస్సులు మన గ్రామంపై, ప్రతి కుటుంబంపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నాను. మన రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని భావితరాలకు చాటిచెప్పే ఈ వేడుకల్లో గ్రామ మహిళలందరూ ఇంత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం. భవిష్యత్తులో కూడా మన గ్రామ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు మనమందరం ఇలాగే ఐక్యతతో ముందుకు సాగుదాం." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు భారీ సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఖుదావంద్ పూరు లో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- టాసు వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన

- సర్పంచ్ యాదయ్య



యువకులు, క్రీడాకారులు మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరిగి,అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :
దసరా పండుగ సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఖుదా వందుపూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, టాస్ వేసి మ్యాచ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడే యాదయ్య మాట్లాడుతూ..."గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడ తాయి. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ప్రశాంతతకు గాను క్రీడాకారుల మధ్య సోదరభావాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయి. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ఆడాలి. యువత క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యాటకర్ల నర్సింలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,

దాదాపూర్ లో ఘనంగా దుర్గమాత "హోమం"



దోమ, అక్టోబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా, దోమ మండల దాదాపూర్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆవరణలో కొలువుదీరిన శ్రీ దుర్గమ్మ తల్లికి ఆధ్యాత్మికవేత్త లక్ష్మణ్ స్వామి పర్యవేక్షణలో "హోమం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు విరివిగా పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. హోమ గుండం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి దివ్య ఆశీస్సులు, చల్లని దీవెనలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ ?కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉత్సవ నిర్వహకులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

పరిగి నియోజకవర్గంలో అధ్వానంగా రోడ్లు..

- కాంగ్రెస్ ఎమ్మెల్యే వైఫల్యంపై - ఘట్యా నాయక్ ఆగ్రహం



పరిగి,అక్టోబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) :
పరిగి నియోజకవర్గంలో రోడ్లు పూర్తిగా అధ్వానంగా తయారై, ప్రయాణికులు వాహనదారులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని వికారాబాద్ జిల్లా బి.ఎమ్.పి పార్టీ అధ్యక్షుడు, కంటెస్టెంట్ ఎమ్మెల్యే పాట్లావత్ ఘట్యా నాయక్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నా యని స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నారని, అసలు ఆ పనులు ఎక్కడ జరుగుతున్నాయో ప్రజల ముందర నిరూపించాలని ఆయన నేరుగా సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరిపై ఘట్యా నాయక్ తీవ్ర ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిగి నుండి షాద్ నగర్ వరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మిస్తామని చెప్పి, కేవలం పరిగి నుండి లాల్ పహాడ్ వరకు పనులు ప్రారంభించారని, అయితే ఆ పనులు కూడా తీవ్ర అలసత్వంతో, నత్తనడకన సాగుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా, పరిగి నుండి వికారాబాద్ వరకు కొనసాగుతున్న రోడ్డు పనులు కూడా ఆలస్యమవడంతో ఈ మార్గంలో ప్రతిరోజు ప్రయాణించే వేలమంది ప్రయాణికులు తరచూ ఘోర రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

– నత్త నడకన వికారాబాద్ పరిగి రోడ్డు పనులు

రోడ్డు నిర్మాణ పనుల్లో ఏమాత్రం ప్రణాళిక లేదని ధ్వజమెత్తిన ఆయన, "లాల్ పహాడ్ రోడ్డు పనులు చేపడితే వికారాబాద్ రోడ్డు పనులు ఆగిపోతున్నాయి.. వికారాబాద్ రోడ్డు పనులు మొదలుపెడితే లాల్ పహాడ్ పనులు నిలిచిపోతున్నాయి.. అసలు ఈ రోడ్డు పనులు ఇప్పట్లో పూర్తవుతాయా?" అని ఎమ్మెల్యేను ఘాటుగా ప్రశ్నించారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మాత్రం చాలా ఘనంగా చేస్తున్నారని, కానీ క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేయడంలో కాంగ్రెస్ నాయకులు శూన్యమని ఎద్దేవా చేశారు. ?గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మిస్తామని చెప్పి ప్రారంభించి సుమారు మూడేళ్ళు కావస్తున్నా, ఇప్పటివరకు ఆ పనులు పూర్తికాకపోవడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. నియోజకవర్గంలో పలు మండలాల పరిధిలోని రోడ్ల పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.

– దారుణంగా రోడ్లు ఇబ్బందుల్లో వాహనాదారులు,

దోమ మండలం ఐనాపూర్ మీదుగా మల్లెపల్లి, పాలేపల్లి నుండి దిర్సంపల్లి, దోర్నాల్ పల్లి నుండి దొంగ ఎనికేపల్లి వరకు ఉన్న రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. రోడ్లపై భారీ గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇవేమీ ఎమ్మెల్యేకు కనబడడం లేదా అని నిలదీశారు. స్థానిక నాయకులు ఈ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ?కుల్కచర్ల ఁ చౌడాపూర్ మండలాలు కుల్కచర్ల మండల కట్టింగ్ నుండి ముజాహిద్ పూర్ గ్రామం మీదుగా గూడూరు గేటు వరకు, అలాగే దొంగచింత నుండి చౌడాపూర్ మండలం గండి చెరువు వరకు రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, కనీసం వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొందని తెలిపారు.

– ఏ గ్రామానికి వెళ్లాలన్నా గోతుల రోడ్లపై వెళ్లాల్సిందే..

ఏ గ్రామానికి వెళ్లినా, ఏ తండాకు వెళ్లినా డబుల్ రోడ్లు వేస్తున్నామని చెబుతున్న ఎమ్మెల్యే, ఆచరణలో మాత్రం రోడ్లు లేక ప్రజలను అవస్థల పాలు చేస్తున్నారని ఘట్యా నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. పరిగి నియోజకవర్గంలో పూర్తిగా శిథిలమైన అన్ని రోడ్లకు కొత్తగా బిటి రోడ్లను మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని, ప్రజలు వాహనదారుల కష్టాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

పరిగి మున్సిపల్ ఘనంగా వాహన పూజా కార్యక్రమం



పరిగి, అక్టోబర్ 20(తెలంగాణ డైలీ న్యూస్) :
దసరా పండుగను పురస్కరించుకుని పరిగి మున్సిపల్ ఆవరణలో మున్సిపల్ వాహనాలకు వాహన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, మున్సిపల్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెత్త సేకరణ వాహనాలు, ట్రాక్టర్లు, ఇతర మున్సిపల్ వాహనాలకు పూలమాలలు వేసి, కుంకుమ బొట్లు పెట్టి పూజ చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ రజిత వెంక టేష్ మాట్లాడుతూ...పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న వాహనాలకు ఏటా దసరా సంద ర్భంగా పూజ చేయడం ఆనవాయితీగా వస్తోందని, పారిశుధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్లు యూసుఫ్, ఆరిఫ్, శశాంక్ రెడ్డి, చంద్రయ్య, మున్సిపల్ సిబ్బంది, డ్రైవర్లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సాయిని ముత్యంను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే



గోరికొత్తపల్లి, అక్టోబర్ 19 :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సాయిని విజయ భర్త సాయిని ముత్యంను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం పరామర్శించారు. ఇటీవల ముత్యంకు కంటి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కంటి ఆపరేషన్ అనంతరం ఆరోగ్యం ఎలా ఉందని ఆరా తీసిన ఎమ్మెల్యే, వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముత్యం త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఎన్ఎస్ఆర్, నడిపెల్లి విజ్జన్ రావు, పత్తి ప్రభాకర్, కృష్ణయ్య, ముడతనపల్లి శంకర్ ఉన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ పల్లెబోయిన బిక్షపతి, ఉప సర్పంచ్ తోట సారంగపాణి, అల్లె దేవేందర్, అల్లె శంకర్, తౌటు అశోక్, పల్లెబోయిన రాజేందర్, ముప్పు అనిల్, తోట కుమారస్వామి, కొసరి కట్టయ్య, గటికే ప్రకాష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లూరులో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

- పవిత్రత, విశిష్టతను చాటిన ఆడబిడ్డలు



నవాబుపేట,అక్టోబర్ 20(తెలంగాణ డైలీ న్యూస్) :
మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామం హైస్కూల్ ఆవరణలో సద్దుల బతుకమ్మ వేడుకలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగకు ముగింపు పరాకాష్ట అయిన ఈ రోజును తెలంగాణ ఆడపడుచులు ఎంతో పవిత్రంగా జరుపుకున్నారు. సద్దులు అంటే పెరుగన్నం, పులిహోర, లెమన్ రైస్, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం వంటి 5 రకాల ప్రసాదాలు. ఈరోజు అమ్మవారికి ఈ సద్దులను నైవేద్యంగా సమర్పించి ఆడబిడ్డలు పండుగను ముగించారు.తొమ్మిది రోజుల తపస్సుకు ఫలితం – 9 రోజుల దీక్షకు సంతృప్తి లభించే రోజు ఇదే. బతుకు నిచ్చే అమ్మ – ఆడవారి సౌభాగ్యం, పిల్లల ఆరోగ్యం కోసం గౌరమ్మను పూజించడం. పూల పవిత్రత తంగేడు, గునుగు, బంతి పూలతో ప్రకృతిని ఆరాధించడం. ?ఆడబిడ్డల ఐక్యత – ఊరంతా ఒకే చోట చేరి బతుకమ్మ ఆడటం.వాయనం ఇచ్చిపుచ్చుకోవడం – “నా వాయనం తీసుకో, నీ వాయనం నాకివ్వు” అంటూ ప్రేమను పంచడం.మహిళలంతా పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చి, చప్పట్లు కొడుతూ పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి “తిరిగి వచ్చే ఏడాది రావమ్మా” అంటూ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ జి. యాదమ్మ, మాజీ ఎంపీటీసీ జి. కృష్ణవేణి, జంగం పల్లవి, చాకలి రజిత, డప్పు రాములమ్మ, నాగ పార్వతమ్మ, బుక్ కీపర్ ఆంజనేయులు, మొదటి గ్రామ సంఘం మహిళలు దొమ్మరి సత్యమ్మ, బిత్తరి యాదమ్మ, బంటు లక్ష్మి, కే. అనుష, ఎస్. శివలీల, మంగళ శివలీల, సున్నాల మాధవి, సాకలి సత్యమ్మ, రేణమ్మ, రమాదేవి, చాకలి బాలమణి, ముష్టి పుష్పమ్మ, కే. సంతోషలతో పాటు చిన్న చిన్న సంఘాల సభ్యులందరూ పాల్గొన్నారు.

వెంకటేశ్వరపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- బతుకమ్మ ఆటపాటలతో మార్మోగిన గ్రామం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన సర్పంచ్ ముప్పిడి నాగరాజు



గణపురం, అక్టోబర్ 19: మండల పరిధి లోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.ఈ వేడుకల ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ ముప్పిడి నాగరాజు దగ్గరుండి పర్యవేక్షించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఆడపడుచుల ఐక్యతను, ఆత్మీయతను చాటిచెబుతుందని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకల ద్వారా తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించవచ్చని తెలిపారు.

ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియా

నగర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న



వరంగల్, అక్టోబర్ 19): విజయదశమి పర్వదినం నగర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న ఆకాంక్షించారు. సోమవారం నగర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐకమత్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. నగర ప్రజలందరికీ హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

హైదరాబాద్‌లో హనీట్రాప్ కలకలం.. రూ.18 లక్షలు వసూలు చేసిన యువకుడి అరెస్ట్

హైదరాబాద్, అక్టోబర్ 19: సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి.. ప్రేమ పేరుతో యువకులకు దగ్గరై.. ఆపై అందినకాడికి దోచుకుంటున్న ఓ యువకుడి గుట్టును పాతబస్తీ పోలీసులు రట్టుచేశారు. కాగా నిందితుడి ట్రాప్‌లో ఇతర రాష్ట్రాల యువకులు, విదేశీయులు కూడా ఉన్నట్లు గుర్తించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీకి చెందిన కొండబత్తుల పవన్ కుమార్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో అమ్మాయిల పేరుతో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి యువకులను ట్రాప్ చేస్తుంటాడు. ప్రేమ పేరుతో యువకులకు దగ్గరై వారి ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు సేకరిస్తాడు. అనంతరం వాటిని అడ్డుగా పెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతూ.. బాధితుల నుంచి లక్షల్లో వసూలు చేస్తుంటాడు.ఈ క్రమంలో ఓ యువకుడి నుంచి రూ. 18 లక్షలు వసూలు చేయగా.. మరో రూ. 7.16 లక్షలు ఇవ్వాలంటూ పవన్ కుమార్ బెదిరించాడు. వేధింపులకు తాళలేని యువకుడు పోలీసులను ఆశ్రయించారు.అనంతరం మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్ సహా పలు వస్తువులు స్వాధీనం చేసుకుని.. నిందితుడిని అరెస్ట్ చేశారు.

కలెక్టర్‌నే ఖాతరు చేయని డిడబ్ల్యూఓ..

- వీల్‌చైర్ కోసం కన్నీళ్లతో వృద్ధ దంపతుల ప్రదక్షిణలు
- వృద్ధ దంపతులపై దురుసుగా ప్రవర్తించిన
- డిడబ్ల్యూఓ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాలు



వికారాబాద్, అక్టోబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) :
కలెక్టర్ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను అందకుండా చేస్తున్న వికారాబాద్ జిల్లా సంక్షేమ అధికారి (డిడబ్ల్యూఓ) తీరుపై ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పట్టేలా వికారాబాద్ కలెక్టరేట్ వేదికగా ఓ కన్నీటి గాథ వెలుగుచూ సింది.? దోమ మండలం పాలేపల్లి గ్రామానికి చెందిన రాములు అనే 66 ఏళ్ల వృద్ధుడు నడవలేని స్థితిలో ఉండి, తన భార్యతో కలిసి తనకు కావలసిన వీల్‌చైర్ ఇతర ఉపకరణాల కోసం వికారాబాద్ కలెక్టరేట్ చుట్టూ రోజూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కాళ్లు సహకరించక, నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్న ఆ వృద్ధ దంపతులు తమ బాధను అధికారులకు మొరపెట్టుకున్నప్ప టికీ ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 55 ఏళ్ల లోపు ఉన్న వారికే ఉచిత వీల్‌చైర్లు పరికరాలు ఇస్తామని, 66 ఏళ్లు నిండటంతో నిబంధనలు అడ్డువస్తున్నాయని అధికారులు కఠినంగా చెబుతున్నారని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ గారికి విన్నవించి, వారి ఆదేశాలు తెచ్చినా స్థానిక అధికారి మాత్రం వాటిని ఏమాత్రం లెక్కచేయడం లేదని బాధిత కుటుంబం వాపోతోంది.అంతేకాకుండా, బాధలో ఉన్న వృద్ధుడి పట్ల జిల్లా సంక్షేమ అధికారి అత్యంత దుర్మార్గంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. “నీకేమైంది ముసలోడా, మల్ల రాపియ్యి” అంటూ లబ్ధిదారుడిని తీవ్రంగా అవమానించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. వృద్ధుడి పట్ల అధికారి చూపిన ఈ బాధ్యతారా హిత్య వైఖరిని ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. కలెక్టర్ ఆదేశాలను సహితం లెక్కచేయ కుండా, మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్న సదరు పై జిల్లా యంత్రాంగం ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను సాకుగా చూపకుండా, మానవతా దృక్పథంతో ఆలోచించి ఆ వృద్ధ దంపతులకు తక్షణమే వీల్‌చైర్ ఇతర అవసరమైన ఉపకరణాలను మంజూరు చేసి ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

నారాయణపూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- సర్పంచ్ దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు..
- భారీగా పాల్గొన్న గ్రామ మహిళలు



పరిగి, అక్టోబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా పరిగి మండలం నారాయణపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. గ్రామ సర్పంచ్ ముత్యాల సత్యనారాయణ రెడ్డి రాధిక దంపతుల ప్రత్యేక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను గ్రామ కూడలిలో ఉంచి, మహిళలందరూ చప్పట్లు చరుస్తూ ఆటపాటల తో బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముత్యాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని, ప్రకృతిని పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ అని ఆయన కొనియాడారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఈ సాంస్కృతిక వైభవాన్ని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.గ్రామంలో ఐక్యతను చాటేలా మహిళలందరూ ఒకే చోట చేరి వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ సకల జనులపై, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని, గ్రామం అన్ని రంగాల్లో సస్యశ్యామలంగా వర్ధిల్లాలని ఆ గౌరమ్మను ప్రార్థించినట్లు తెలిపారు. పండుగలు మన మధ్య ప్రేమను, సోదరభావాన్ని పెంచుతాయని, భవిష్యత్తులోనూ ఇలాంటి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు.?కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు, యువతకు, మహిళలకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి.

- ఫారం 18 ద్వారా లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు బుద్ధుల శ్రవణ్ రెడ్డి



పరిగి, అక్టోబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) :
అర్హులైన పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తప్పకుండా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధుల శ్రవణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో పట్టభద్రుల ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటర్ల జాబితాలో చేర్పించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని శ్రవణ్ రెడ్డి తెలిపారు. ఒకవేళ డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులైతే తమ విశ్వవిద్యాలయం నుండి ‘ఈక్వాలీ’ సర్టిఫికేట్ పొంది దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం పాత ఓటర్ల జాబితాను గణనలోకి తీసుకోరని, కాబట్టి గతంలో ఓటు హక్కు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు చేయాలనుకునే వారు ఫారం 18 పూర్తి చేసి, దానికి ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, మరియు గెజిటెడ్ అధికారితో సంతకం చేయించిన డిగ్రీ సర్టిఫికేట్ ప్రతులను జతచేసి తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నేరుగా వెళ్లలేని వారు భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సాధారణ అసెంబ్లీ ఓటు నమోదుతో పోలిస్తే పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ భిన్నంగా ఉంటుందని, కాబట్టి యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అర్హులైన పట్టభద్రులంద రూ ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నామమాత్రంగా కొత్త ఓట్ల దరఖాస్తులు - ములుగులో 751 మాత్రమే



హైదరాబాద్:తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. 'సర్?'లో భాగంగా ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు ఫారం-6 ద్వారా 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయి. ఎన్నికల సంఘం మాత్రం సుమారు 4.88 లక్షల దరఖాస్తులు అందినట్లు గతంలో ప్రకటన చేసింది. అయితే ఇవన్నీ అభ్యంతరాలు, ఫిర్యాదుల కాలంలో అందినవి కావని తెలుస్తోంది. అంతకు ముందు అందిన వాటిని కూడా కలిపారు.రాష్ట్రంలో 'సర్?' సర్వేలో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురించిన రోజున ఓటర్ల నమోదు పత్రాలు సమర్పించకపోవడం, చిరునామా లేకపోవడం, శాశ్వత వలస, మరణం, డూప్లికేట్ ఓట్ల కారణంగా 73.39 లక్షల ఓట్లను తొలగించారు. అనేక చోట్ల అర్హులైన ఓటర్లు ఉన్నప్పటికీ, బీఎల్‌వోలు ఎలాంటి విచారణ లేకుండానే, వారిని తొలగించారని రాజకీయ పార్టీలు ఆరోపించాయి.ఏఎస్?డీడీ జాబితా నుంచి పొరపాటున తమ ఓటు తొలగిస్తే, ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. అయితే అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయనేది గమనార్హం. దీనికి అదనంగా ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించిన శిబిరాల ద్వారా 36,771 దరఖాస్తులు అందాయి. అంటే 'సర్' కార్యక్రమంలో భాగంగా ఏఎస్?డీడీ జాబితా ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో అందిన మొత్తం ఫారం-6 దరఖాస్తులు కేవలం 2,07,146 మాత్రమే.ఏడాది ప్రారంభం నుంచి 10.45 లక్షల దరఖాస్తులుఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు, కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా 10,45,519 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇప్పటివరకు 5,12,960 దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆమోదించి, వారి పేర్లను తుది జాబితాలో చేర్చారు. సరైన పత్రాలు లేకపోవడం వల్ల 2,23,416 దరఖాస్తులు తిరస్కరించారు. మరో 3,09,143 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటిని కూడా పరిశీలించి, అర్హులైన వారిని నవంబర్ 9న ప్రకటించబోయే 'సర్-2026' తుది జాబితాలో చేర్చనున్నారు. సర్?లో భాగంగా కేవలం అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ కాలంలో కొత్త ఓటరు నమోదు కోసం అత్యధికంగా 39,101 దరఖాస్తులు హైదరాబాద్‌లో అందగా, అత్యల్పంగా 751 దరఖాస్తులు ములుగులో అందాయి.

మీ పాత్ర లేకపోతే సీబీఐ విచారణ చేపట్టండి..



హైదరాబాద్ : మాక్స్‌బియన్ ఫార్మా కానీ, మైండ్‌వాల్ట్ కార్పొరేట్ స్కూల్స్ కానీ, మెడికవర్ ఆస్పత్రుల మీద వస్తున్న ఆరోపణలపై అక్కడున్న మీడియా వాళ్లు అడిగినపుడు రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌లో మొదలేమో తనను పెయిడ్ క్వశ్చన్స్ అడగకండి అన్నరు.. తర్వాతేమో ఒక్క ఆధారమన్నా చూపించండి అన్నరు. ఇవన్నీ అంశాలల్లో కూడా కొన్ని నెలల నుంచి ఆధారాలు బయటపెడుతూనే ఉన్నామని బీఆర్ ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ తెలిపారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. . ఎట్లా ఒక ఆస్పత్రిని రూ.13200కు అమ్మేస్తరు.. ఆ ఆస్పత్రిలో ఉన్న డైరెక్టర్లలో అల్లుడు మాక్స్‌బియన్ ఫార్మాలో ఉంటరు.. అమ్మాయి నిర్మాణాలు చేస్తున్న కార్పొరేట్ స్కూల్స్ అయిన మైండ్‌వాల్ట్‌లో ఉంటరు.. ఇవాళ ఇవన్నింటి మీద ప్రశ్నలు అడిగినప్పుడు రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదు.. ఎదురేమో రకరకాల దుష్ప్రచారం చేస్తరని మన్నె క్రిశాంక్ ఆరోపించారు.వారికి, వారి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఛానళ్లు, పత్రికల్లో కేటీఆర్, కేసీఆర్‌మీద దుష్ప్రచారాలు చేయడం..వాళ్లు నేరుగా వచ్చి సమాధానాలు కూడా చెప్పడం,, కేటీఆర్, హరీశ్ రావు సమాధానాలు చెప్పడం, కేసీఆర్ లీగల్ గా ఎదుర్కోవడం, కమిషన్‌కు సమాధానాలు చెప్పడం.. అవును రేవంత్ రెడ్డి మీకు సంబంధం లేకపోతే విచారణ చేపట్టండి. సులభంగా అయిపోతది.. ఇవేమిట్లో కూడా మీ పాత్ర లేకపోతే సీబీఐ విచారణకు ఆదేశించండి అయిపోతది. ఆ సీబీఐ ముందు మేం పోయి డాక్యుమెంట్స్ పెడతం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో సీబీఐ రావాలంటే రేవంత్ రెడ్డి అనుమతి ఉండాలి. మరి రేవంత్ రెడ్డి ఇందులో ఏం లేదు ఒక్క ఆధారం కూడా లేదన్నప్పుడు .. మీరు అంత క్లీన్‌గా ఉన్నపుడు ఇక్కడ పెట్టిన ఈ అంశాల మీద సీబీఐ విచారణ పెట్టండి.. మేమే ఈ డాక్యుమెంట్స్ , డైరెక్టర్స్, షేర్ హోల్డర్స్ అన్నీ పెడతమన్నారు మన్నె క్రిశాంక్ .

హైదరాబాద్‌లో నకిలీ నంబర్ ప్లేట్లపై పోలీసుల ఉక్కుపాదం.. 100 మందిపై కేసులు



హైదరాబాద్, అక్టోబర్ 19:
నకిలీ నంబర్ ప్లేట్ల వాహనాలపై నగర ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతు న్నారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యే క తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా వాహనాలు సీజ్ చేశారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వాహనాలు వినియో గిస్తున్న 100 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. గత 8 నెలల్లో 88 ద్విచక్ర వాహనాలతోపాటు12 కార్లను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. నకిలీ, మార్చిన, అనధికారిక నంబర్ ప్లేట్లు చట్ట రీత్యా నిషేధమని నగర ప్రజలకు ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.హెచ్‌ఎస్ఆర్‌పీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద నంబర్ ప్లేట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారికి ట్రాఫిక్ పోలీసులు సూచించారు. నకిలీ నంబర్ ప్లేట్లను వినియోగించడం వల్ల వాహనాలు గుర్తించడం కష్టమవుతుందని పోలీసులు పేర్కొన్నారు. ఇది నేరాల దర్యాప్తు, ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు సవాలుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక వాహనదారులు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ సంబంధించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేస్న్నారు. నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లనే అమర్చుకోవాలని సూచిస్తున్నా. రిజిస్ట్రేషన్ నంబరులో ఎలాంటి మార్పులు చేయవద్దని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి.. వాహనాలు సీజ్ చేయడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు.. భారీగా ఎస్ఐల బదిలీ



హైదరాబాద్ :
హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది ఎస్ఐల బదిలీ
పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పాలనాపరమైన మార్పులు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని సీపీ సజ్జనార్ ఆదేశం
ఒకేచోట ఎక్కువకాలం పనిచేస్తున్న వారిని బదిలీ చేసినట్లు వెల్లడి
హైదరాబాద్ నగరంలో పండగల సీజన్ సమీపిస్తున్న వేళ పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లను (ఎస్ఐ) బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్ఠతలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలంగా ఒకేచోట పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేర్వేరు స్టేషన్లు, విభాగాలకు కేటాయించినట్లు తెలుస్తోంది.బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాబోయే పండగలు, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ మార్పులు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

రేవంత్ అసమర్థతో హరిగోస పడుతున్న రైతాంగం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



మహబూబ్ నగర్ : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లాలోని పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో ఎండిపోయిన వరి పంటలను బీఆర్ఎస్) శ్రేణులతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు.ఇది నిజమైన కరువు కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్ నినో పేరుతో కాలం వెలిబుచ్చు తున్నా రని విమర్శించాచరు. పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండున్న ర కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నార, ని వారంతా ప్రభుత్వంపై తిరగబడే అనివార్యత ప్రభుత్వమే కల్పించిం దని పేర్కొన్నారు. రైతులు అధైర్య పడొద్దని అండగా ఉంటామని, ప్రభుత్వంతో పోరాడి నష్టపరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటామని బహిరంగం చెబుతున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డికి కరెంట్ సరఫరాపై అవగాహన, సోయి లేదని అన్నారు. నేటికి శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీటి లభ్యత ఉందని, నీటి లభ్యత ఉన్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడుపతలేరని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడపడంలో ఘోరమైన వైఫల్యం చెందిందిని వెల్లడించారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోవిందు నాయక్, అలీం పాల్గొన్నారు.

తెల్ల 'బంగారం'.. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్ రూ.9,200



జమ్మికుంట(కరీంనగర్): పత్తి రైతులకు ఈ ఏడాది ధరలు ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే మద్దతు ధరను మించి లభిస్తుండ డంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం క్వింటాల్ పత్తికి గరిష్ఠంగా 9,200 రూపాయల ధర పలికింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గత సీజన్‌లో సీసీఐ క్వింటాల్‌కు 8,110 మద్దతు ధర చొప్పున 10,666 మంది రైతుల నుంచి 1,45,057 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఇదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు 1,18,638 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది పత్తికి ప్రభుత్వం క్వింటాల్‌కు 8,667 రూపా యలు మద్దతు ధర నిర్ణయించగా, మార్కెట్‌లో అంతకుమించి ధరలు పలుకుతున్నాయి.సెప్టెంబరు23 నుంచి కొత్త పత్తి మార్కెట్‌కు రావడం ప్రారంభమైంది. తొలి రోజుల్లో క్వింటాల్‌కు రూ.8600 వరకు ధర పలకగా.. రోజులు గడుస్తున్న కొద్దీ పత్తి నాణ్యత పెరగడం, వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి.ఈ సీజన్‌లో మార్కెట్‌కు ఇప్పటివరకు 2,500 క్వింటాళ్ల పత్తి వ చ్చింది. మంగళవారం జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్‌కు సుమారు 150 వాహ నాల్లో 690 క్వింటాళ్ల పత్తి రాగా, గరిష్ఠ ధర 9,200, మోడల్ ధర 8,900, కనిష్ట ధర ఎనిమిది వేల రూపాయలు లభించింది.

ఉపాధి కల్పనే ధ్యేయంగా అడుగులు - 5,341 సంస్థల స్థాపనకు ప్రభుత్వం ఆమోదం



హైదరాబాద్: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే పారిశ్రామిక విస్తరణపై దృష్టిసారించింది. రాజధానిలోనే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలకు సైతం పరిశ్రమలు విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. గడిచిన 26 నెలల సమయంలోనే రాష్ట్రంలో 5,341 సూక్ష్మ మధ్య, భారీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.38,341.93 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసింది. దీంతో తెలంగాణలో 1,31,083 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.పెట్టుబడుల విస్తరణపై దృష్టిరా ష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు మారుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ పెట్టుబడులు అవసరమయ్యే రంగాల్లో కార్యకలాపాలు విస్తరించడం, పరిశ్రమల సంఖ్య కంటే వాటిలో పెట్టుబడుల విలువ అధికంగా ఉండేలా చూడటం వంటివి రాష్ట్ర పారిశ్రామిక రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంకేతంగా ప్రభుత్వం భావిస్తోంది. పెట్టుబడుల అభివృద్ధి విధానాలపై పరిశ్రమల శాఖ తాజాగా ప్రభుత్వానికి నివేదించింది.

జేఎన్‌టీయూలో అద్భుతం రివర్స్ బోర్లతో పెరుగుతున్న భూగర్భ జలాలు



హైదరాబాద్: సాధారణంగా హైదరాబాద్ నగరంలో ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతుంటాయి. వేసవి వచ్చిందంటే చాలు ట్యాంకర్ల కోసం ఎదురుచూపులు తప్పవు. కానీ జేఎన్‌టీయూ క్యాంపస్‌లో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు ఎంత ఉన్నా భూగర్భ జలాలు మాత్రం సమృద్ధిగా ఉంటున్నాయి. ఇందుకు కారణం ఆ వర్సిటీ అనుసరిస్తున్న వినూత్న వర్షపు నీటి సంరక్షణ విధానమే.వర్షపు నీటి నిల్వకు రివర్స్? బోర్ల ఏర్పాటుప్రకృతి ప్రసాదించిన ప్రతి చుక్కనూ ఒడిసిపట్టి భూమిలోకి పంపాలనే ఉద్దేశంతో జేఎన్‌టీయూ జలవనరుల శాఖ ఈ బృహత్తర ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా క్యాంపస్ ప్రాంగణంలో వినూత్న రీతిలో రివర్స్ బోర్లను ఏర్పాటు చేశారు. వర్షపు నీటిని నిల్వ చేయడానికి ఏకంగా 11 ప్రాంతాల్లో 15 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతు ఉండే భారీ నీటి తొట్టెలను నిర్మించారు.ఈ తొట్టెలలోకి చేరిన వర్షపు నీరు ఎలాంటి వృథా లేకుండా, కేవలం క్షణాల వ్యవధిలో భూమి 200 అడుగుల లోతుకు వెళ్లేలా పకడ్బందీ సాంకేతిక ఏర్పాట్లు చేశారు. గురుత్వాకర్షణ శక్తి కారణంగా ఈ బావుల్లోకి ప్రవేశించిన నీరు వేగంగా భూమిలోకి ఇంకుతుంది. అలా రూ. 40 లక్షల వ్యయంతో మొత్తం 24 చోట్ల ఈ బోర్?వెల్స్‌ను ఏర్పాటు చేశారు.ప్రతి ఏడాది సుమారు 8 కోట్ల లీటర్ల నీరు భూమిలోకిఈ అద్భుతమైన విధానం ద్వారా జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ప్రతి సంవత్సరం సుమారు 8 కోట్ల లీటర్ల వర్షపు నీరు భూగర్భంలోకి చేరుతోంది. ఫలితంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నీటి మట్టాలు పడిపోతున్నా, క్యాంపస్‌లో మాత్రం జలకళ తప్పుకుండా ఉంది. ఇక్కడ వేసవిలో సైతం భూగర్భ జలమట్టం కేవలం 15 నుంచి 20 మీటర్ల లోతులోనే ఉంటోందని, శీతాకాలంలో ఇది 10 మీటర్ల కంటే తక్కువగా నమోదవుతోందని జలవనరుల శాఖ ప్రొఫెసర్ ఎం.వి.ఎస్. గిరిధర్ తెలిపారు. దీనివల్ల క్యాంపస్‌కు బయటి నుంచి తాగునీటి ట్యాంకర్లను తెప్పించుకోవాల్సిన అవసరమే లేకుండా పోయిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రకృతిని రక్షించుకుంటూ, నీటిని వృథా చేయకుండా జేఎన్‌టీయూ చూపుతున్న ఈ చొరవ హైదరాబాద్?లోని ప్రతీ ఒక్కరికీ, ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది.

జనరల్ న్యూస్

ఈ ముగ్గురికి న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లే అర్హత లేదు.. గంభీర్ అండతో స్క్వాడ్‌లోకి ఎంట్రీ..!



న్యూజిలాండ్ పర్యటనలో భారత జట్టు ఐదు టీ20లు, ఐదు వన్డేలతో పాటు రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఈ సిరీస్‌లో భాగంగా అక్టోబర్ 22 నుంచి టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. నవంబర్ 4 నుంచి వన్డే సిరీస్, నవంబర్ 19 నుంచి టెస్టు సిరీస్ మొదలవుతాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (ఔజ)లో భాగంగా జరగనున్న టెస్టు మ్యాచ్‌లను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ (దీజజ×) వన్డే సిరీస్ కోసం రెండు వేర్వేరు జట్లను ఎంపిక చేసింది.చివరి రెండు వన్డేలకు టెస్టు జట్టులోని కొందరు కీలక ఆటగాళ్లకు చోటు కల్పించలేదు. వీరు న్యూజిలాండ్ ఏ జట్టుతో జరగనున్న మూడో అనధికారిక టెస్టులో ఆడే అవకాశం ఉంది. దీంతో వన్డే జట్టులో మరికొందరు ఆటగాళ్లకు అవకాశం దక్కింది. అయితే, రెండు జట్లను కలిపి పరిశీలిస్తే ముగ్గురు ఆటగాళ్ల ఎంపికపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వారికి అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మద్దతుతోనే వారు జట్టులో చోటు దక్కించుకున్నారనే చర్చ జరుగుతోంది.

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక కావాల్సిన అర్హత లేని ముగ్గురు భారత ఆటగాళ్లు వీరే!

ఎత్తైన శరీరాకృతితో ఆకట్టుకునే ఫాస్ట్ బౌలర్ గుర్నూర్ బ్రార్‌ను న్యూజిలాండ్‌తో జరిగే ఐదు వన్డేల సిరీస్‌కు ఎంపిక చేశారు. అఫ్గానిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అరంగేట్రం చేసిన గుర్నూర్ తన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అయితే, ఆ తర్వాత ఇంగ్లండ్, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో గుర్నూర్ కేవలం మూడు వికెట్లు మాత్రమే తీశారు. అంతేకాకుండా, బౌలింగ్‌లో ఎక్కువ పరుగులు సమర్పించుకున్నారు. ఈ ప్రదర్శన నేపథ్యంలో న్యూజిలాండ్ పర్యటనకు ఎంపిక చేసిన భారత వన్డే జట్టులో ఆయనకు చోటు దక్కడం ఆశ్చర్యకరంగా మారింది. ఇటీవలి ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటే, ఆయన ఎంపికపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి

పండుగ వేళ భగ్గుమన్న చికెన్ ధరలు.. వామ్మో.. ఇప్పుడు కిలో ఎంతంటే..?



నాన్‌వెజ్ ప్రియులకు పండుగ వేళ దెబ్బ తగిలింది. ధరలు భారీగా పెరుగుతున్నాయి. పండుగ సమయాల్లో చికెన్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా గత కొద్ది రోజులుగా ధరలు కొండెక్కుతుండగా.. పండక్కి ముందు మరింత పుంజుకున్నాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రానున్న రోజుల్లో పండుగ సీజన్ కారణంగా మరింత పెరిగే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.261 వద్ద కొనసాగుతోండగా.. డ్రస్సుడ్ చికెన్ రూ.231గా ఉంది. ఇక రిటైల్ లైవ్ బర్డ్ రూ.149, ఎక్స్ ఫారం లైవ్ బర్డ్ రూ.122గా ఉంది.ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.261 వద్ద కొనసాగుతోండగా.. డ్రస్సుడ్ చికెన్ రూ.231గా ఉంది. ఇక రిటైల్ లైవ్ బర్డ్ రూ.149, ఎక్స్ ఫారం లైవ్ బర్డ్ రూ.122గా ఉంది.కరీంనగర్ జోన్‌లో కిలో స్కిన్ లెస్ రూ.261గా ఉండగా.. డ్రస్సుడ్ చికెన్ రూ.231, రిటైల్ లైవ్ బర్డ్ రూ.149, ఎక్స్ ఫారం లైవ్ బర్డ్ రూ.122 వద్ద కొనసాగుతోంది.విజయవాడ జోన్‌లో కేజీ స్కిన్ లెస్ చికెన్ రూ.275గా ఉండగా.. డ్రస్సుడ్ చికెన్ రేటు రూ.243గా కొనసాగుతోంది. ఇక రిటైల్ లైవ్ బర్డ్ రూ.157గా ఉండగా.. ఫారం దగ్గర లైవ్ బర్డ్ రూ.130గా ఉంది.విజయవాడ జోన్‌లో కేజీ స్కిన్ లెస్ చికెన్ రూ.275గా ఉండగా.. డ్రస్సుడ్ చికెన్ రేటు రూ.243గా కొనసాగుతోంది. ఇక రిటైల్ లైవ్ బర్డ్ రూ.157గా ఉండగా.. ఫారం దగ్గర లైవ్ బర్డ్ రూ.130గా ఉంది.ఇక కోడి గుడ్ల ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం విజయవాడ జోన్‌లో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.80 పలుకుతున్నాయి. అలాగే హైదరాబాద్ జోన్‌లో 12 గుడ్ల ధర రూ.76గా ఉంది. ఇక కరీంనగర్ జోన్‌లో రూ.76 పలుకుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కిలో రూ.300కి విక్రయిస్తున్నారు. అయితే ప్రాంతాన్ని బట్టి ధరలు మారుతూ ఉంటాయి.ఇక కోడి గుడ్ల ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం విజయవాడ జోన్‌లో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.80 పలుకుతున్నాయి. అలాగే హైదరాబాద్ జోఉంటాయి.ఇక కోడి గుడ్ల ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం స్‌లో 12 గుడ్ల ధర రూ.76గా ఉంది. ఇక కరీంనగర్ జోన్‌లో రూ.76 పలుకుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కిలో రూ.300కి విక్రయిస్తున్నారు. అయితే ప్రాంతాన్ని బట్టి ధరలు మారుతూ ఉంటాయి.

12 రోజుల్లో 1.5 కోట్ల అప్లికేషన్లు.. వరల్డ్‌కప్ టికెట్ల కోసం ఎగబడుతన్న ఫ్యాన్స్..

క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ మెన్స్ వన్డే ప్రపంచకప్ 2027 టికెట్లకు ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ లభిస్తోంది. వచ్చే ఏడాది అక్టోబర్ 2న ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నమెంట్‌కు సంబంధించి టికెట్ బ్యాలెట్ ఓపెన్ చేసిన కేవలం 12 రోజుల్లోనే ఏకంగా 1.5 కోట్లకు పైగా అప్లికేషన్స్ వచ్చినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అధికారికంగా ధ్రువీకరించింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న 14వ ఎడిషన్ వన్డే వరల్డ్‌కప్ పట్ల అభిమానుల్లో ఎంతటి ఉత్సాహం ఉందో ఈ దరఖాస్తుల వరద చాటిచెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా 142 దేశాల నుంచి దాదాపు 44.23 లక్షల మంది అభిమానులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, మొత్తం 1,50,83,752 టికెట్ అప్లికేషన్లు దాఖలైనట్లు ఐసీసీ వెల్లడించింది.



అసలేంటీ వరల్డ్‌కప్ టికెట్ బ్యాలెట్ విధానం?

అధిక డిమాండ్ ఉన్న మెగా మ్యాచ్‌లకు టికెట్ల అమ్మకాల్లో పారదర్శకత కోసం ఐసీసీ లాటరీ ఆధారిత బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తోంది. అభిమానులు తాము చూడాలనుకున్న నిర్దిష్ట మ్యాచ్‌లకు ఈ బ్యాలెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో వ్యక్తి ఒక మ్యాచ్‌కు ఒక్క బ్యాలెట్ ఎంట్రీ మాత్రమే వేయగలరు. అయితే టోర్నమెంట్‌లోని పలు వేర్వేరు మ్యాచ్‌లకు ఎంట్రీలు సమర్పించే వెసులుబాటు ఉంది. అందుబాటులో ఉన్న టికెట్ల సంఖ్య కంటే డిమాండ్ ఎక్కువ ఉన్న మ్యాచ్‌లకు రాండమైజ్డ్ బ్యాలెట్ పద్ధతి ద్వారా అర్హులను ఎంపిక చేస్తారు. ఎంపికైన దరఖాస్తుదారులకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందిస్తారు. ఆ లింక్ ఉపయోగించి వారు టికెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నవంబర్ 21, 2026 వరకు అందుబాటులో ఉంటుంది.అక్టోబర్ 7న భారత్ తొలి సమరం.. ఆసీస్‌తో రీమ్యాచ్..

వచ్చే ఏడాది అక్టోబర్ 2న ప్రారంభమై నవంబర్ 21 వరకు జరిగే ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు తలపడనున్నాయి. వీటిని ఆరు జట్ల చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు.గ్రూప్ -ఎ: భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, జింబాబ్వే, ఆఫ్గనిస్థాన్, క్వాలిఫైయర్ -ఎగ్రూప్ -- బి: దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, క్వాలిఫైయర్- బిటీమిండియా తన ప్రపంచకప్ వేటను అక్టోబర్ 7న దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ వేదికగా ప్రారంభించనుంది. తొలి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో తలపడనుండటం విశేషం. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఓటమికి బదులు తీర్చుకునేందుకు టీమిండియా బరిలోకి దిగుతుండటంతో ఈ పోరుపై సర్వత్రా భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాకిస్థాన్ మ్యాచ్

బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. సరికొత్త అప్‌డేట్

మీ మొబైల్ ఫోన్ నెట్‌వర్క్ సరిగా లేకపోయినా, కాల్స్ తరచుగా కట్ అవుతున్నా, లేదా ఇంటర్నెట్ వేగం తక్కువగా ఉన్నా, ఇది కేవలం ఫోన్ వాడకంలోనే కాకుండా రోజువారీ పనులలో కూడా సమస్యగా మారవచ్చు. ఇటువంటి పరిస్థితిలో కంపెనీ తీసుకుంటున్న కొత్త ఏర్పాట్లు దీంతో వినియోగదారులకు చాలా ముఖ్యమైనవి కావచ్చు. దీంతో తన 4+ నెట్‌వర్క్‌ను విస్తరించి, 5+ వైపు అడుగులు వేయడానికి సన్నాహాలు చేస్తోంది. అంతేకాకుండా నెట్‌వర్క్ సమాచారం అందించడానికి, ఫిర్యాదులను నమోదు చేయడానికి, సైబర్‌సెక్యూరిటీని మెరుగుపరచడానికి కొత్త కార్యక్రమాలను అమలు చేస్తోంది.ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2026 సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ విస్తరణపై మాట్లాడారు. తమ టెలికమ్యూనికేషన్స్ సంస్థ అనేక వినియోగదారు, నెట్‌వర్క్-స్థాయి ప్లాట్‌ఫారమ్‌లను ప్రారంభిస్తూ, తదుపరి తరం మొబైల్ కనెక్టివిటీ వైపు వేగంగా పయనిస్తోందని పేర్కొన్నారు4+ నెట్‌వర్క్ తర్వాత 5+ కోసం సన్నాహాలు:బీఎస్ఎన్ఎల్ తన స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 4+ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. ఈ సంస్థ తన నెట్‌వర్క్ పరిధిని విస్తరించడం, టెలికాం సేవలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. 5+ కోసం కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే, ఈ సమాచారంలో 5+ సేవలను ప్రారంభించేందుకు ఎలాంటి ఖచ్చితమైన తేదీని వెల్లడించలేదు. అందువల్ల వినియోగదారులు ప్రస్తుతానికి 5+ ప్రారంభం కోసం వేచి చూడాల్సి ఉంటుంది. తన వాణి చాట్‌బాట్‌ను మెరుగుపరచడానికి కూడా కృషి చేస్తోంది. దీని ముఖ్య ఉద్దేశ్యం వినియోగదారులకు వారి ప్రాంతంలోని నెట్‌వర్క్ స్థితి గురించి సమాచారం అందించడం, వాయిస్ ద్వారా ఫిర్యాదులు చేయడానికి వీలు కల్పించడం. సులభంగా చెప్పాలంటే, నెట్‌వర్క్ సమస్యలను తెలియజేయడానికి వినియోగదారులు ఇకపై కేవలం టెక్స్ట్ మెసేజ్‌లపై మాత్రమే ఆధారపడాల్సిన అవసరం ఉండదు.అయితే ఈ ఫీచర్లు అప్‌గ్రేడ్ అవుతున్నాయి. అవి ప్రతి



వినియోగదారునికి పూర్తిగా అందుబాటులో ఉన్నాయని భావించడం సరికాదు. నెట్‌వర్క్ పనితీరును పర్యవేక్షించడం, నివేదికలను అందించడం సమస్యలను గుర్తించడంలో సహాయపడతాయి. కానీ అవి త్వరిత పరిష్కారానికి హామీ ఇవ్వవు.నెట్‌వర్క్ భద్రతను మెరుగుపరచడానికి బీఎస్ఎన్ఎల్, సైబర్ సెక్యూరిటీ సంస్థ అయిన సప్తాంగ్ ల్యాబ్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ చొరవ, నెట్‌వర్క్ ట్రాఫిక్‌ను విశ్లేషించడానికి, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడానికి ఏఐ (ూ×), మెషిన్ లెర్నింగ్‌ను ఉపయోగించుకుంటుంది. సైబర్ ముప్పులను గుర్తించి వేగంగా స్పందించడంలో సహాయపడటమే దీని లక్ష్యం. అయితే ఇటువంటి వ్యవస్థ అన్ని రకాల ఆన్‌లైన్ మోసాల నుండి పూర్తి రక్షణను తప్పనిసరిగా అందించదు.

ఒకట్రెండు కాదు.. షఫాలీ, స్మృతిల వేటకు ఎన్ని రికార్డులు బద్దలయ్యాయో తెలుసా..?

జింబాబ్వేపై రెండో టీ20లో 9 వికెట్ల ఘన విజయం సాధించిన భారత మహిళల జట్టు పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. షఫాలీ వర్మ 55 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో 2026లో అత్యధిక టీ20 అంతర్జాతీయ పరుగుల రికార్డు సృష్టించగా, స్మృతి మంధాన కూడా 821 పరుగులతో ప్రత్యేక జాబితాలో నిలిచింది. భారత్ వరుసగా 10 టీ20 విజయాలు సాధించి మరో కొత్త రికార్డు నమోదు చేసింది.షఫాలీ వర్మకు అగ్రస్థానం.. మంధాన కూడా టాప్‌లో..జింబాబ్వేపై కేవలం 25 బంతుల్లో 55 పరుగులు చేసిన షఫాలీ వర్మ 2026 క్యాలెండర్ ఇయర్‌లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 922 పరుగులకు చేరుకుంది. దీంతో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన మహిళా బ్యాటర్‌గా నిలిచింది.ఈ జాబితాలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ 824 పరుగులతో రెండో స్థానంలో ఉంది. భారత స్టార్ స్మృతి మంధాన 821 పరుగులతో మూడో స్థానంలో నిలిచింది. హాంకాంగ్‌కు చెందిన నటాషా మైల్స్ 800 పరుగులు చేయగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఈషా ఓజా 2025లో 779 పరుగులు చేసింది. హాంకాంగ్ బ్యాటర్ యాస్మిన్ దస్పానీ కూడా 2026లో 779 పరుగులు సాధించింది.భారత్‌కు వరుసగా 10 టీ20 విజయాలు..జింబాబ్వేపై విజయం భారత



మహిళల జట్టుకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 10వ విజయం. 2026లో మొదలైన ఈ విజయాల పరంపర కొనసాగుతోంది.ఇంతకుముందు భారత్ వరుసగా 7 విజయాలు 2018లో సాధించింది. 2012-13, 2016-18, 2019-20, 2025-26 మధ్య ఆరేసి వరుస విజయాల రికార్డులు ఉన్నాయి.2026లో భారత్‌కు 17 టీ20 విజయాలు..ఒక క్యాలెండర్ ఇయర్‌లో భారత్ సాధించిన అత్యధిక టీ20 అంతర్జాతీయ విజయాల రికార్డు కూడా 2026లో నమోదైంది. ఈ ఏడాది భారత మహిళల జట్టు 17 విజయాలు సాధించింది.2018లో 16 విజయాలు, 2024లో 15 విజయాలు సాధించిన రికార్డులు గతంలో ఉన్నాయి.వరుస ఓటములో జింబాబ్వే..వరోవైపు జింబాబ్వే మహిళల జట్టుకు ఇది వరుసగా 22వ టీ20 అంతర్జాతీయ ఓటమి. 2025లో మొదలైన ఈ పరాజయాల పరంపర ఇంకా కొనసాగుతోంది.ఈ జాబితాలో ఎస్వాటిని 26 వరుస ఓటములతో అగ్రస్థానంలో ఉంది. మంగోలియా కూడా 2023-26 మధ్య 26 వరుస ఓటములు ఎదుర్కొంది. లెసోతో 20, బల్గేరియా 20 వరుస ఓటములతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.సిక్సర్లలో షఫాలీ, మంధాన ఆధిపత్యం.భారత మహిళల టీ20 అంతర్జాతీయ చరిత్రలో అత్యధిక సిక్సర్లు

వినియోగదారులకు గుడ్‌న్యూస్.. కీలక నిర్ణయం



అక్టోబర్ 15, 2026న అమల్లోకి రావాల్సిన కొత్త ఖూ× మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీణ=) నిబంధనలను దీపావళి తర్వాత వరకు వాయిదా వేశారు. ఈరోజు అక్టోబర్ 13న, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఛీూజ×) ఒక పత్రికా ప్రకటనను జారీ చేస్తూ, ప్రస్తుతానికి ఖూ×పై ఎలాంటి కొత్త ఛార్జీలు వర్తించవని స్పష్టం చేసింది. వాస్తవానికి, రూ.2,000 పైబడిన ఖూ× చెల్లింపులపై 0.4% మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీణ=) విధించాల్సి ఉంది. ఇది ఈ వారం గురువారం నుండి అమల్లోకి రావాల్సి ఉండగా, ఇప్పుడు దీపావళి తర్వాత వరకు వాయిదా పడింది. దేశంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల వేదిక అయిన యూపీఐని ఎన్‌పీసీఐ నిర్వహిస్తోంది. పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, వ్యక్తి-వ్యాపారి (ూ2వీ) లావాదేవీలపై ఛార్జీలను నిలిపివేసినట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త తేదీని తర్వాత ప్రకటిస్తారు. దీపావళి తర్వాత, నవంబర్ రెండవ వారంలో కొత్త నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.పండుగ సీజన్‌లో భారీ ఉపశమనం లభించింది:వ్యాపార సంఘాల నుండి ఫిన్‌టెక్ కంపెనీల వరకు ఈ కొత్త ఛార్జీని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది పండుగ సీజన్‌లో అమ్మకాలపై నేరుగా ప్రభావం చూపుతుందని వారు వాదించారు. ప్రస్తుతం మార్కెట్ ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోంది. పండుగ అమ్మకాల సమయంలో వ్యాపార ఖర్చులు పెరగవచ్చని ప్రభుత్వం కూడా ఆందోళన చెందింది. వ్యాపారులపై వీణ= భారం పెరిగితే ఈ నష్టాన్ని సాధారణ వినియోగదారులు కూడా ఏదో ఒక రూపంలో భరించాల్సి వచ్చే అవకాశం ఉంది. వ్యాపారులు ఈ ఖర్చులను వినియోగదారుల నుండి వసూలు చేసుకుంటారు.ఈ ఆందోళనల దృష్ట్యా, యూపీఐ స్టీరింగ్ కమిటీ ప్రస్తుతం వెనక్కి తగ్గింది. ఎండిఆర్ అమలును జనవరి 2027 వరకు వాయిదా వేయాలన్న ప్రతిపాదనను ఎన్‌పిసిఐ కూడా పరిశీలిస్తోందని అక్టోబర్ 8న మనీకంట్రోల్ నివేదించింది.వీణ= ఛార్జీ పూర్తి గణితాన్ని అర్థం చేసుకోండి:గత నెలలోనే రూ.2,000 దాటిన లావాదేవీలపై 0.4% వీణ= వసూలు చేయాలని ఖూ× స్టీరింగ్ కమిటీ నిర్ణయించింది. దీని అర్థం, మీరు ఖూ× ద్వారా ఒక వ్యాపారికి రూ.2,000 చెల్లిస్తే, 0.4% రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. రూ.10,000 చెల్లింపులకు, ఈ రుసుము రూ.40కి పెరుగుతుంది. డిజిటల్ చెల్లింపులను ప్రాసెస్ చేసినందుకు వ్యాపారుల నుండి ఈ రుసుమును వసూలు చేస్తారు. అక్టోబర్ 8న ఖూ× లావాదేవీలపై వీణ= సమస్యను సంబంధిత వర్గాలు పరిష్కరిస్తాయని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ ఛార్జీని ఎప్పుడు అమలు చేయాలనే నిర్ణయాన్ని చెల్లింపుల వ్యవస్థకే వదిలివేశారు.

ఏడాది మొత్తం విజయ్‌ను మనం పెళ్లి చేసుకుందాం అని అడుగుతూనే ఉన్నా



'పుష్ప' సినిమాలో తనతో కలిసి నటించిన అల్లు అర్జున్, 'యానిమల్' చిత్రంలో సహనటుడిగా ఉన్న రణ్‌బీర్ కపూర్‌లలో ఎవరిని ఎంచుకుంటారని కరణ్ ప్రశ్నించగా.. రష్మిక వెంటనే అల్లు అర్జున్ పేరును చెప్పింది. అదే సమయంలో రష్మికతో కాకుండా మరే ఇతర నటితో విజయ్ దేవరకొండ ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుందని అడిగిన ప్రశ్నకు రష్మిక ఇచ్చిన సమాధానం కూడా ఆసక్తి రేకెత్తించింది. విజయ్‌కు మరో హీరోయిన్‌తో కెమిస్ట్రీ లేదన్నట్లుగా ఆమె బదులివ్వడంతో షోలో నవ్వులు పూశాయి. అదేవిధంగా భార్యాభర్తల మధ్య అనుబంధం గురించి విజయ్ దేవరకొండ తనదైన శైలిలో మాట్లాడాడు. సంతోషకరమైన వైవాహిక జీవితానికి తన దగ్గర ఒకటే సూత్రం ఉందని, భార్య చెప్పిన మాటకు ఎప్పుడూ ఓకే చెప్పాలని సరదాగా అన్నాడు విజయ్.

టాలీవుడ్ స్టార్ కపుల్ లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఒకరు. వీరిద్దరి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఏ చిన్న విషయం బయటకు వచ్చినా అభిమానుల్లో ఆసక్తి నెలకొంటుంది. ముఖ్యంగా వీరి ప్రేమ, పెళ్లి గురించి తెలుసుకోవాలని చాలామంది ఎదురుచూస్తుంటారు. ఇటీవలే వివాహబంధంతో ఒక్కటైన ఈ జంట.. తాజాగా రణబాలి సినిమాలో కలిసి నటించారు. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ సెలబ్రిటీ చాట్ షో 'కాఫీ విత్ కరణ్'లో ఈ జంట తమ బంధానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. పెళ్లి ప్రపోజల్ విషయంలో విజయ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి.షోలో భాగంగా హోస్ట్ కరణ్ జోహార్.. మీ ఇద్దరిలో ముందుగా పెళ్లి ప్రపోజ్ చేసింది ఎవరని ప్రశ్నించాడు. దీనికి విజయ్ దేవరకొండ స్పందిస్తూ, రష్మికే తనను పెళ్లి చేసుకుందామని అడిగిందని సరదాగా చెప్పాడు. తాను అంగీకారం తెలిపేలోపే ఆమె చాలాసార్లు అడిగి ఉంటుందని అన్నాడు. నేను ఓకే చెప్పేలోగా ఒక వందసార్లు అడిగింది అని సరదాగా అన్నాడు విజయ్. విజయ్ మాటలకూ నవ్వుకున్న రష్మిక.. తాను ఒక్కరోజో, రెండు రోజులపాటో కాదని, దాదాపు ఏడాది పాటు అతడిని పెళ్లి చేసుకుందామని అడుగుతూనే ఉన్నానని చెప్పుకొచ్చింది. దీంతో కరణ్ జోహార్ ఆశ్చర్యపోగా, విజయ్ మాత్రం తానేమీ అంత చెడ్డవాడిని కాదంటూ సరదాగా స్పందించాడు. ఆ మాటలతో షోలో నవ్వులు విరిశాయి. తమ బంధంలోని చిలిపి క్షణాలను ఈ జంట ఇలా పంచుకోవడం అభిమానులకు ఆసక్తికరంగా మారిందిఅలాగే షోలోని ర్యాపిడ్ ఫైర్ రౌండ్‌లోనూ రష్మిక తన సమాధానాలతో ఆకట్టుకుంది.

బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పులు.



ముంబైలోని జుహులో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. బాలీవుడ్ స్టార్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పులు జరిగాయి. మోటార్‌సైకిల్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఒక్కసారిగా నటుడి కారుపై కాల్పులకు తెగబడ్డారు. జుహులోని జేవీపీడీ గ్రౌండ్ సమీపంలో నటుడి కారు వెళ్తుండగా, అటుగా వచ్చిన ఆ దుండగులు దాదాపు ఐదు నుంచి ఏడు రౌండ్ల కాల్పులు జరిపినట్లు సమాచారం.ఈ ఘటనలో టైగర్ ష్రాఫ్ డ్రైవర్‌తో పాటు ఒక రిక్షా డ్రైవర్ గాయపడినట్లు తెలిసింది. ప్రమాద సమయంలో టైగర్ ష్రాఫ్ కూడా కారులోనే ఉన్నప్పటికీ, ఆయన పూర్తిగా క్షేమంగా బయటపడటం ఊరటనిచ్చే అంశం. ఆయనకు ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారుముంబైలో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పులు జరిగాయి. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి సుమారు 5 రౌండ్ల కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తికి గాయాల కాగా టైగర్ ష్రాఫ్ మాత్రం సురక్షితంగా బయటపడ్డారు.. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఈ ఘటనపై ముంబై పోలీసులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. జుహు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కాల్పుల ఘటన జరిగిందని, టైగర్ ష్రాఫ్ సురక్షితంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఆయనకు ఎలాంటి గాయాలు కాలేదని, ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ముంబైలో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పులు జరిగాయి. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి సుమారు 5 రౌండ్ల కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తికి గాయాల కాగా టైగర్ ష్రాఫ్ మాత్రం సురక్షితంగా బయటపడ్డారు.కాగా, ఈ కాల్పుల ఘటనకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బాధ్యత వహించింది.మరోవైపు ఈ ఘటనపై రాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సైతం స్పందించారు, ఈ ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు.

రాజన్న సినిమాలో నటించిన ఈ చిన్నది.



సినిమా ఇండస్ట్రీలో చైల్డ్ ఆర్టిస్టులుగా అడుగుపెట్టి, తమ నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న వారు చాలామందే ఉన్నారు. చిన్న వయసులోనే స్టార్ హీరోల సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న కొందరు, ఆ తర్వాత చదువుపై దృష్టి సారించి కొంతకాలం సినిమాలకు దూరంగా ఉంటారు. మరికొందరు మాత్రం నటనపై ఆసక్తితో హీరోయిన్‌లుగా, ఇతర పాత్రల్లోనూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అలాంటి వారిలో ఒకప్పటి చైల్డ్ ఆర్టిస్ట్ అనీ కూడా ఒకరు. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో చిన్నారిగా కనిపించిన ఈమె, ఇప్పుడు తన లేటెస్ట్ లుక్స్‌తో సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. 2011లో విడుదలైన 'రాజన్న' సినిమా తెలుగు ప్రేక్షకులకు గుర్తుండే ఉంటుంది. తెలంగాణలో రజాకార్ల పాలన, ప్రజల పోరాట నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రలో నటించారు. స్నేహ కథానాయికగా కనిపించగా, నాగార్జున కుమార్తె పాత్రలో చిన్నారి నటన ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ దర్శకత్వం వహించగా, కొన్ని కీలక సన్నివేశాలను ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించారు. ఎం.ఎం. కీరవాణి అందించిన సంగీతం సినిమాకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. పలు నంది అవార్డులను సైతం సొంతం చేసుకున్న ఈ చిత్రం, తన కథతో పాటు నటీనటుల ప్రదర్శనలతోనూ గుర్తింపు పొందింది. 2011లో విడుదలైన 'రాజన్న' సినిమా తెలుగు ప్రేక్షకులకు గుర్తుండే ఉంటుంది. తెలంగాణలో రజాకార్ల పాలన, ప్రజల పోరాట నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రలో నటించారు. స్నేహ కథానాయికగా కనిపించగా, నాగార్జున కుమార్తె పాత్రలో చిన్నారి నటన ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ దర్శకత్వం వహించగా, కొన్ని కీలక సన్నివేశాలను ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించారు. ఎం.ఎం. కీరవాణి అందించిన సంగీతం సినిమాకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. పలు నంది అవార్డులను సైతం సొంతం చేసుకున్న ఈ చిత్రం, తన కథతో పాటు నటీనటుల ప్రదర్శనలతోనూ గుర్తింపు పొందింది.



'స్పిరిట్' రిలీజ్ డేట్ లాక్.. వచ్చే దివాళి అండర్ కంట్రోల్ ఆఫ్ ప్రభాస్..!

రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్ రిలీజ్ డేట్ ఫైనల్ గా లాక్ అయిపోయింది. ఈ క్రేజీ కాంబో గురించి ఇండస్ట్రీలో ఒక అదిరిపోయే న్యూస్ బయటికి వచ్చింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈ సినిమాను 2027 మార్చి 5న థియేటర్లలోకి తీసుకురావాలని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేశారు. కానీ ప్రభాస్ నటిస్తున్న మరో భారీ ప్రాజెక్ట్ ఫౌజీ సినిమా కోసం స్పిరిట్ రిలీజ్ డేట్ ను మేకర్స్ మరో ఆరు నెలలు వెనక్కి జరిపారు. ఇప్పుడు వస్తున్న లేటెస్ట్ అప్డేట్ ప్రకారం స్పిరిట్ సినిమాను 2027 అక్టోబర్ 29న అంటే సరిగ్గా దీపావళి పండుగ సీజన్ లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. పక్కాగా హాలిడేస్ ను టార్గెట్ చేస్తూ బాక్సాఫీస్ దగ్గర దండయాత్ర చేయడానికి ఈ క్రేజీ కాంబినేషన్ రెడీ అవుతోంది. ఈ న్యూస్ తో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.సినిమా మేకింగ్ విషయానికి వస్తే స్పిరిట్ షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా అంటే 50 పర్సెంట్ కంప్లీట్ అయిపోయింది. సినిమా రిలీజ్ కు ఇంకా ఏడాదికి పైగానే టైమ్ ఉండటం మేకర్స్ కు చాలా పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పాలి. రిలీజ్ పోస్ట్ పోన్ అవ్వడంతో దొరికిన ఈ ఎక్స్ట్రా గ్యాప్ ను డైరెక్టర్ సందీప్ వంగా పర్ఫెక్ట్ గా వాడుకోబోతున్నారు. క్వాలిటీ విషయంలో ఎక్కడా ఏమాత్రం కాంప్రమైజ్ కాకుండా ఆడియన్స్ కు ఒక అద్భుతమైన

మహేష్ బాబు వారణాసిలో మరో సర్‌ప్రైజ్..



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కథ, విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, ప్రపంచ నిర్మాణం ఇలా ప్రతి అంశంలోనూ కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నారని టాక్. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. వారణాసిలోని కొన్ని కీలక సన్నివేశాల కోసం ప్రత్యేకమైన భాషను, లిపిని రూపొందించినట్లు సమాచారం.కథలోని ఒక ప్రత్యేక ప్రపంచాన్ని మరింత సహజంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించేలా చూపించేందుకు ఈ కొత్త భాషను ఉపయోగించనున్నారనే ప్రచారం జరుగుతోంది. రాజమౌళి గతంలో బాహుబలి కోసం కిలికి అనే ప్రత్యేక భాషను సృష్టించిన విషయం తెలిసిందే. సినిమాలోని కల్పిత ప్రపంచానికి తగ్గట్టుగా ఆ భాషను రూపొందించడం అప్పట్లో ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు వారణాసి కోసం కూడా అలాంటి ప్రయోగమే చేస్తున్నారనే వార్త సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది.

'నేను తెలంగాణ కోడలిని



హైదరాబాద్?ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదివారం 'సద్దుల బతుకమ్మ' ఉత్సవాలను నిర్వహించింది. ఈ వేడుకలో స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న దంపతులు పాల్గొని సందడి చేశారు. 'నాకు బతుకమ్మ ఆడటం పూర్తిగా రాదు. మీరే నాకు నేర్పించండి' అంటూ రష్మిక ఎంతో వినయంగా అక్కడున్న మహిళలను అడిగారు. తమ పెళ్లి తర్వాత జరుపుకుంటున్న తొలి పెళ్లి బతుకమ్మ పండుగ ఇదే కావడంతో ఇది తనకు ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. తాను 'తెలంగాణ కోడలిని' అని పేర్కొన్న రష్మిక మహిళలతో కలిసి సరదాగా బతుకమ్మ ఆడారు.మా తొలి బతుకమ్మ పండుగ ఇదే: రష్మికఈ సందర్భంగా రష్మిక బతుకమ్మ సెలబ్రేషన్స్?పై మాట్లాడారు. 'మా పెళ్లి తర్వాత నేను జరుపుకుంటున్న తొలి బతుకమ్మ పండుగ ఇది. బతుకమ్మ ఆడాలని విజయ్ నన్ను కోరారు. మీరందరినీ చూసి బతుకమ్మ ఎలా ఆడాలో నేర్చుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈరోజు మీ అందరితో కలిసి తెలంగాణ కోడలిగా బతుకమ్మ ఆడటం నాకు ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి వెళ్లే ముందు మా అత్తయ్య తెలంగాణ కోడలిగా సంప్రదాయంగా రెడీ అయి వెళ్లాలని

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.